క్లుప్తంగా

నేటి నుంచి భక్తి సమ్మేళనం

టెక్కలి: మండల కేంద్రంలోని టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు ఉత్తరాంధ్ర రామకృష్ణ-వివేకానంద భావ ప్రచార పరిషత్ భక్త సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు స్థానిక రామకృష్ణ మిషన్ నిర్వాహక కార్యదర్శి బి.రామకృష్ణ, కన్వీనర్ ఎస్.విశ్వనాథం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు రోజుల పాటు యువజన సదస్సులు, ఆధ్యాత్మిక సంస్థాగత సమావేశాలు, మహిళా సదస్సులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి


మాట్లాడుతున్న పలాసపురం సర్పంచ్ తడక జోగారావు

సోంపేట: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక సాయంతో పంచాయతీ పరిధిలో నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని పలాసపురం సర్పంచ్ తడక జోగారావు అన్నారు. పలాసపురం పంచాయతీలో లబ్ధిదారులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న ఆర్థిక సాయం సద్వినియోగం చేసుకుని 2024 జనవరి 31లోగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పొలాకి వెంకటరమణ,వర్క్ ఇన్‌స్పెక్టర్ అశోక్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రవి, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి చర్యలు


స్థల పరిశీలన చేస్తున్న ఎంపీడీఓ, నాయకులు

కోటబొమ్మాళి: మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో త్వరలో కొత్తగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీఓ కె.ఫణీంద్రకుమార్ తెలిపారు. బుధవారం వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కలెక్టర్, జెడ్పీ సీఈఓలకు ప్రతిపాదనలు పంపించగా మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీచేసినట్లు పేర్కొన్నారు. షాపుల కోసం ఆసక్తి గల వారు ఎంపీడీఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాహ్వానితులు రోణంకి మల్లయ్య, నాయకులు పేడాడ వెంకటరావు, మెట్ట సింహాచలం, గొద్దు చిరంజీవి పాల్గొన్నారు.

లింగ వివక్షను రూపుమాపుదాం


ర్యాలీ నిర్వహిస్తున్న స్వయం శక్తి సంఘాల మహిళలు

వజ్రపుకొత్తూరు: సమాజంలో లింగవివక్షను రూపుమాపుదామని వెలుగు సీసీ ధనలక్ష్మి అన్నారు. జెండర్ ఆధారిత హింసకువ్యతిరేకంగా గురువారం కొత్తపేటలో స్వయంశక్తి సంఘాల మహిళలు, గ్రామస్తులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. బాల్య వివాహాలు నేరమని, చిన్నారులను విధిగా బడికి పంపించాలని, బాలకార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జి.గురువులు, వెలుగు సిబ్బంది, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

వైద్యాధికారికి సన్మానం


హరికిరణ్‌ను సన్మానిస్తున్న ఎంపీపీ దాస్

సోంపేట: ఉప్పలాం పంచాయతీలో తీరప్రాంత గ్రామం బట్టిగళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా హరికిరణ్ అందించిన సేవలు ప్రశంసనీయమని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ అన్నారు. ఉన్నత చదువులకు వెళ్తున్న సందర్భంగా హరికిరణ్‌ను ఆసుపత్రి ఆవరణలో గురువారం సన్మానించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు రౌతు విశ్వనాథం, వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు శిలగాన భాస్కరావు, జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, పార్టీ నాయకులు ఎం.శంకర్, సూరాడ పాపారావు, టి.ధర్మారావు, బి.గున్నారావు, కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కంచిలి ఎంపీడీఓగా ఈశ్వరరావు



కంచిలి: స్థానిక ఎంపీడీఓగా ఎం.ఈశ్వరరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ప్రస్తుతం ఇచ్ఛాపురం ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తూ ఇక్కడ అదనపు బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన సీహెచ్.శ్రీనివాసరెడ్డి పదోన్నతిపై ఇచ్ఛాపురం క్లస్టర్‌కు బదిలీపై వెళ్లారు.

సంక్షేమ రథసారథి సీఎం జగన్

కుల, మత, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేద్దామని వక్తలు పిలుపునిచ్చారు. ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లోని పలు సచివాలయాల వద్ద గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించి సంక్షేమ పథకాల బోర్డులు ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జెండాలను ప్రజాప్రతినిధులు ఆవిష్కరించారు.

– సాక్షి నెట్‌వర్క్


కవిటి: బెలగాంలో పార్టీ జెండా ఎగురవేస్తున్న మండల కన్వీనర్ కడియాల ప్రకాష్


టెక్కలి: అయోధ్యపురంలో ప్రగతి బోర్డును ఆవిష్కరిస్తున్న మాజీ కేంద్రమంత్రి కిల్లి కృపారాణి, పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు మంజు, మండల కన్వీనర్ హరి, జేసీఎస్ ఇన్‌చార్జి మోహన్


ఇచ్ఛాపురం రూరల్: మండపల్లిలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో గృహసారథులు


కోటబొమ్మాళి: లఖందిడ్డిలో జెండాను ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ దుబ్బ వెంకటరమణారావు, నాయకులు


వజ్రపుకొత్తూరు: కొత్తపేటలో సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాలిన శ్రీనివాసరావు, నేతలు, అధికారులు


సంతబొమ్మాళి-2 సచివాలయం వద్ద మాట్లాడుతున్న జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, నాయకులు


మందస: కొండలోగాంలో లబ్ధిదారుల వివరాలను పరిశీలిస్తున్న ఎంపీపీ దానయ్య, అధికారులు


సోంపేట: మామిడిపల్లి సచివాలయం-2 పరిధిలో బోర్డు ఆవిష్కరిస్తున్న ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్


కంచిలి: ముండ్ల సచివాలయంలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

కులగణనతో సమగ్ర అభివృద్ధి

నందిగాం:

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న కులగణన నిర్ణయంతో అందరికీ మేలు జరుగుతుందని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. గురువారం నందిగాంలోని పార్టీ కార్యాలయంలో ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ ఈ నెల 9న ఓటర్ల నమోదుకు ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నారని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సువ్వారి వసంత్, తమిరె రాజు, చిన్ని జోగారావు, అంబోడి విష్ణు, కణితి నారాయణమూర్తి, అట్టాడ శ్రీనివాసరావు పాల్గొన్నారు.


నందిగాం: వలంటీర్లకు సూచనలిస్తున్న పేరాడ తిలక్

ఇచ్ఛాపురం: కుల ఆధారిత సర్వే సమర్థంగా నిర్వహించాలని ఇచ్ఛాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి సిబ్బందికి సూచించారు. పురపాలక సంఘం కార్యాలయంలో గురువారం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో పకడ్బందీగా సర్వే పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్, వైస్ చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య, జేసీఎస్ కన్వీనర్ సాలిన ఢిల్లీ, కౌన్సిలర్లు సుగ్గు ప్రేమ్‌కుమార్, పి.మధుమూర్తి, సీహెచ్ జగన్నాయకులు, ఆదిరెడ్డి, జి.ప్రదీప్, నాయకులు నీలాపు ఢిల్లీ, టి.లోకేష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


ఇచ్ఛాపురం: మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి

కాశీబుగ్గ: కులగణన విజయవంతం చేయాలని పలాస-కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బి.గిరిబాబు అన్నారు. మున్సిపల్ సర్వసభ్య సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన సదస్సు నిర్వహించి విధి విధానాలు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మీసాల సురేష్‌బాబు, పలాస తహశీల్దారు లంబాల మధుసూదనరావు, మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్రకుమార్, వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి, కళింగ సంక్షేమ సంఘం నాయకుడు శిష్టు గోపి, గిరిజన నాయకుడు సవర సోమేశ్వరరావు, ఆదివాసీ నాయకుడు సవర జగన్నాయకులు, దళిత సంక్షేమ సంఘం నాయకుడు బోనెల రాము, మత్స్యకార ఐక్యవేదిక అధ్యక్షుడు అంబటి ఆనందరావు, ఎంఆర్‌పీఎస్ నేత ఉర్నాన అప్పలరాజు, మున్సిపల్ కార్మిక సంఘ అధ్యక్షుడు చింతల మురుగన్ పాల్గొన్నారు.


కాశీబుగ్గ: సదస్సుకు హాజరైన మున్సిపల్ చైర్మన్ గిరిబాబు, వైస్ చైర్మన్ సురేష్‌బాబు

విస్తరణ పనులకు తొలగిన అడ్డంకులు

కాశీబుగ్గ: మున్సిపాలిటీలోని కేటీ రోడ్డులో 80 అడుగుల విస్తరణ పనులకు ఉన్న అడ్డంకులు తొలగించేందుకు మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. విస్తరణ పనులు దాదాపు పూర్తి అయినప్పటికీ పాత విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు తొలగించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో వీటిని రోడ్డు అవతలి వైపు మార్చేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ నాగేంద్రకుమార్ సిబ్బందిని ఆదేశించారు. ఈ మేరకు గురువారం నెహ్రూ(ముత్యాలమ్మ కోనేరు) పార్క్ తదితర ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్లను పరిశీలించారు. కార్యక్రమంలో డీఈ సునీల్‌కుమార్, ఏఈ అవినాష్, పార్టీ అధికార ప్రతినిధి గుజ్జు జోగారావు పాల్గొన్నారు.


ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలిస్తున్న కమిషనర్

తడిచిన వరి పంటను కాపాడుకోవాలి

వజ్రపుకొత్తూరు: మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో పొలాల్లో కోసిన వరి ఓవులు తడిచిపోవడంతో వాటిని సంరక్షించుకోవాలని వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ ఉదయ్‌బాబు, నీలవేణి సూచించారు. గురువారం బెండి ప్రాంతంలో తడిచిన వరి చేలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి ఓవులను ఆరబెట్టి 5 శాతం ఉప్పు ద్రావణం పిచికారీ చేస్తే ధాన్యం మొలకెత్తకుండా ఉంటుందన్నారు. పొలాలు పదునుతో ఉన్నందున మినుము, పెసర విత్తనాలు వేసుకోవడం లాభదాయకమని చెప్పారు. ఇప్పుడు నువ్వు పంట వేయడం శ్రేయస్కరం కాదన్నారు. జనవరి 2వ వారంలో నువ్వు విత్తనాలు చల్లితే అధిక దిగుబడులు వస్తాయని రైతులకు వివరించారు. కార్యక్రమంలో డీఆర్‌సీ ఏడీఏ వెంకటరావు, ఏఓ పి.కిరణ్ వాణి, ఏఈఓ జ్యోత్స్న, వీఏఏ రఘు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో పంట నష్టం అంచనా

కవిటి: మండలంలో రెండు రోజులుగా కురిసిన వర్షాలకు ఖరీఫ్ వరిపైరు దెబ్బతిన్న ప్రాంతాల్లో నష్టాలకు సంబంధించి ప్రాథమిక అంచనా వేసేందుకు సోంపేట సబ్ డివిజనల్ ఆఫీసర్ పి.జగన్మోహనరావు, కవిటి ఏఓ పి.సత్యనారాయణ మండలంలో గురువారం పర్యటించారు. బెజ్జిపుట్టుగ రెవెన్యూ, కపాసుకుద్ది రెవెన్యూ, నెలవంక రెవెన్యూ గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి నీట మునిగిన పంటల వివరాలపై ఆరా తీశారు. పొలంలో నీటిని బయటకు పంపించి, గాలి, వెలుతురు తగిలేలా వరిపనలు ఆరబెట్టుకోవాలని రైతులకు సూచించారు. ఉప్పు ద్రావణం చల్లడం ద్వారా నష్టాల్ని తగ్గించుకోవచ్చన్నారు.


బెజ్జిపుట్టుగలో వరిపొలాల్ని పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు


ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి

మందస: మఖరజోల సమీపంలో జనవరి 7న నిర్వహించనున్న కళింగ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరుతూ కళింగ సంక్షేమ సంఘం నాయకులు గురువారం పలు గ్రామాల్లో పర్యటించారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతాయని పేర్కొన్నారు. కొత్తపల్లి, బాలాజీపురం, గోవిందపురం, వెంకటవరదరాజపురం, సిద్ధిగాం, రాధాకృష్ణపురం, చీపి, మందస గ్రామాల్లో పర్యటించిన వారిలో సంఘ నాయకులు కొండల శ్రీధర్‌రావు, గుంట కేశవరావు, సాసుమాన శ్యామ్, మార్పు మన్మధరావు, ఉప్పాడ రాజారావు, బమ్మిడి నాగేశ్వరరావు, సాసుమాన లోకేశ్వరరావు ఉన్నారు.


ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానిస్తున్న కళింగ సంక్షేమ సంఘం నాయకులు

అంబేడ్కర్ విగ్రహం ఆవిష్కరణ

కాశీబుగ్గ: పలాస ప్రభుత్వ హైస్కూల్ ఆవరణలో వ్యాయామ ఉపాధ్యాయుడు పట్ట తవిటయ్య మాస్టారు ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహాన్ని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు గురువారం ఆవిష్కరించారు. మున్సిపల్ చైర్మన్ బి.గిరిబాబు, వైస్ చైర్మన్లు మీసాల సురేష్‌బాబు, బి.కృష్ణారావు, ఏఎంసీ చైర్మన్ పి.వి.సతీష్, బోనెల రాము, ఎ. ఆనందరావు, టి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.


విగ్రహావిష్కరణలో మంత్రి సీదిరి అప్పలరాజు, నాయకులు

జీవన విధానాన్ని బోధించేదే మతం


ఐక్య క్రిస్మస్ వేడుకల్లో మంత్రి సీదిరి అప్పలరాజు, జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తురామారావు, సమన్వయకర్త సాయిరాజ్ తదితరులు

ఇచ్ఛాపురం: జీవన విధానాన్ని బోధించేదే మతమని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. ఇచ్ఛాపురంలోని హాస్పిటల్ రోడ్డులో పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఐక్యక్రిస్మస్ మహోత్సవం గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మంత్రితో పాటు జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని మతాలకు సమాన గౌరవం కల్పించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రపంచానికి శాంతి, కరుణ, సాహసం, ప్రేమలను పంచిన యుగపురుషుడు ఏసుక్రీస్తు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావు, సీడాప్ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, ఎంపీపీ బోర పుష్ప, వాక్యోపదేశకులు పాస్టర్ జాన్‌వెస్లీ, క్రిస్టియన్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రత్తి అన్వేష్, పాస్టర్స్ టపీ జాషువా, ప్రత్తి విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ నాయకుల ఎన్నిక

మందస: యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్‌గా గుంట కోదండరావు, జిల్లా కార్యదర్శిగా గున్న రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హరిపురంలో గురువారం సంఘ అధ్యక్షుడు జగదీష్‌బడిత్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో వీరిద్దరినీ ఎన్నుకున్నారు. వరుసగా మూడుసార్లు రాష్ట్ర కౌన్సిలర్‌గా కోదండరావు, జిల్లా కౌన్సిల్‌లో నూతనంగా స్థానం పొందిన రమేష్‌ను సంఘ నాయకులు అభినందించారు. కార్యక్రమంలో జిల్లా పూర్వపు కార్యదర్శి రాజాన పరమేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి దాసరి ఈశ్వరరావు, గౌరవ అధ్యక్షుడు కొర్ల తేజేశ్వరరావు, సహాధ్యక్షుడు గంట గోపాలకృష్ణ, ప్రియాంక మహరణ, శిష్టు సోమనాథ్, కంచరాన మాధవరావు, పిన్నింటి కొండలరావు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలపై అవగాహన

కంచిలి: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన అవసరమని వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం పి.ఉమారాణి అన్నారు. జాడుపూడిలో సర్పంచ్ పలికల దాక్షాయణి అధ్యక్షతన గురువారం వికసిత్ భారత్ సంకల్ప్‌యాత్రకు సంబంధించి పోస్టర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు జామి జయ, వైఎస్సార్ సీపీ నేత పలికల జయరాం, సచివాలయ కార్యదర్శి సీహెచ్. ఈశ్వరరావు, సీసీ పాపారావు, బీజేపీ యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దున్న శ్రీనివాసరావు, వీఓఏలు పాల్గొన్నారు.

స్వగ్రామానికి చేరిన బాలిక

మందస: మండలంలోని బొగాబంద పంచాయతీ కుడుమాసాయి గ్రామానికి చెందిన సవర వజ్రమ్మ తండ్రి జగ్గిలి చిన్నప్పుడే మరణించగా, తల్లి రొంబి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించింది. అప్పటి నుంచి మానసిక బాధపడుతోంది. ఎవరికి చెప్పకుండా గ్రామం నుంచి వెళ్లిపోయింది. చివరకు ఒడిశాలోని బొలంగీర్‌కు చేరింది. అక్కడ ఓ ఆశ్రమ నిర్వాహకులు బాలికను చేరదీశారు. అక్కడి నుంచి సమాచారం రాగానే వైఎస్సార్ సీపీ నాయకుడు, ఉపసర్పంచ్ సవర రాజు, ధర్మరాజు బొలంగీర్ వెళ్లి వజ్రమ్మను తీసుకొచ్చిబంధువులకు అప్పగించారు.


వజ్రమ్మను అప్పగిస్తున్న ఆశ్రమ నిర్వాహకులు

గుడి నిర్మాణానికి విరాళం

కవిటి: మండలకేంద్రం కవిటిలో వెలసిన చారిత్రక ప్రసిద్ధి పొందిన 160 ఏళ్ల జగన్నాథస్వామి ఆలయ నిర్మాణంపై ఇటీవల సాక్షిలో వెలువడిన కథనంపై దాతలు స్పందించారు. జగతి గ్రామానికి చెందిన విశ్రాంత డీఎస్పీ శమళ్ల ప్రసాదరావు తన మనవరాలు ఆర్య, మనవడు విరాట్‌ల తరఫున ఆలయ పునర్నిర్మాణానికి రూ.10 వేలు విరాళం అందజేశారు. కార్యక్రమంలో నిర్మాణకమిటీ సభ్యుడు తిరుపతిబెహరా, బర్ల నాగభూషణం, మొగిలిపురి శీతారాం, జన్ని లోకనాథం,ప్రేమానంద్‌సాహూ, చందాన కోదండరావు, పాపయ్యరెడ్డి పాల్గొన్నారు.


నగదు అందిస్తున్న విశ్రాంత డీఎస్పీ ప్రసాదరావు

బీసీ సంఘ రాష్ట్ర యువజన ఉపాధ్యక్షునిగా శివాజీ



కంచిలి: జాతీయ బీసీ సంఘం రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షునిగా ఎమ్మెల్సీ నర్తు రామారావు తనయుడు నర్తు శివాజీని సంఘ రాష్ట్ర అధ్యక్షుడు లాకా వెంగళరావు నియమించారు. ఈ మేరకు గురువారం కంచిలి సభలో వెల్లడించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మామిడి సంతోష్‌కుమార్ యాదవ్‌ను నియమించారు.

న్యాయవాదుల విధులు బహిష్కరణ

ఇచ్ఛాపురం: స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయవాదులు గురువారం విధులు బహిష్కరించారు. జిల్లా బార్ అసోసియేషన్ పిలుపు మేరకు ఏపీ టైటిలింగ్ యాక్ట్-23కి నిరసనగా విధులు బహిష్కరించినట్లు చెప్పారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్.దేవరాజు, కార్యదర్శి ఎన్‌సీ సాహు, ప్రతినిధులు సీతయ్యరెడ్డి, కృష్ణమూర్తి, రమణయ్య, ప్రేమలతదేవి, ఎస్.ఎల్.ఎన్.నారాయణ, భగవాన్‌దాస్, బైరి, మనోజ్‌కుమార్, రంగారావు, ప్రసాద్‌రెడ్డి, వరలక్ష్మి, ప్రసాద్ పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో గాంధమ్మ ఊరేగింపు

ఇచ్ఛాపురం రూరల్: ధర్మపురంలో గురువారం భక్తులు గాంధమ్మ అమ్మవారిని భక్తి శ్రద్ధలతో ఊరేగించారు. పైలా వంశీయులు పాల్గొన్నారు.